


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 2 నవంబర్ 2024 5 పేజీలు






## కురుస్తున్న అకాల వర్షాలు

# రైతు కష్టం నీటి పాలు

- కొనుగోలు సెంటర్ వద్ద తడుస్తున్న వరి ధాన్యం
- ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు
- దిక్కుతోచని స్థితిలో రైతన్నలు





**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి, మాచాపూర్, శివనగర్, మాసాని పల్లి, లక్ష్మపూర్ , మౌలన్ కెడ్,సోమర్పేట్,లలోని పలు కొనుగోలు సెంటర్ వద్ద శుక్రవారం నాడు కురిసిన అకాల వర్షానికి కొనుగోలు సెంటర్ వద్ద ఆరబెట్టిన వరి ధాన్యం తడిసిపోయాయి దాంతో రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన పంటలు కళ్ళ ముందర నీటి పాలవుతున్న ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. దీంతో అన్నదాత కంటతడి పెట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. అకాల వర్షాలు రైతులను అయోమయం లో పడ వేస్తున్నాయి. వరి కోతలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం తో రైతులు వరి ధాన్యం కొనుగోలు సెంటర్ వద్ద రోడ్లపై ఆరబెట్టుతున్నారు. అకాల వర్షాలు కురుస్తుండడంతో వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయి నీటి పాలవుతున్నాయి. అంతేకాకుండా వరి ధాన్యం మొలకలు వస్తాయని రైతులు కంటతడి పెడుతున్నారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయాలన్నా ఆలోచన లేకపోవడంతో రైతులు రాత్రనక పగలనక కొనుగోలు (మిగతా 2లో)


సూర్య దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సూర్య

ప్రొ॥ ఎస్.కే అహ్మద్

కిసాన్ ఆగ్రో ట్రేడర్స్, ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్

ఓల్డ్ బస్‌స్టాండ్, ఎడపల్లి, (గ్రా॥&మం॥),

నిజామాబాద్ జిల్లా

ఫోన్: 99894 63499


## బోధన్ పట్టణంలో పర్యటించిన కలెక్టర్

**సూర్య, బోధన్**



జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం బోధన్ పట్టణంలో పర్యటించారు. సమగ్ర సర్వే నేపథ్యంలో ఐదో వార్డులో కొనసాగుతున్న బ్లాక్ నెంబర్ల కేటాయింపు అంశాలను పరిశీలించారు. బ్లాక్ నెంబర్ల కేటాయింపు విషయాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు విషయాలపై సలహాలు, సూచనలు చేశారు. కాగా ఈనెల ఆరవ తేదీ నుండి కుటుంబ సమగ్ర సర్వే కొనసాగనుంది. ఆయన వెంట సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ, తహసిల్దార్ విఠల్, ఐకెపి మెప్మా పట్టణ ఇంచార్జ్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.








### లింగంపల్లి శివారులో వ్యక్తి

# దారుణ హత్య

**సూర్య సదాశివనగర్**

సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామ శివారులో గురువారం వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన పిట్టల కృష్ణగా గుర్తించినట్లు పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు పంచనామ నిర్వహించి కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు..

సూర్య
www.suryaa.com
శనివారం 2 నవంబర్ 2024

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

**- జిల్లా ఎస్పీ సింధుశర్మ ఐపిఎస్**

**సూర్య కామారెడ్డి**

జిల్లా ఎస్పీ నెలవారీ సమీక్ష నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేసి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలి. సైబర్ క్రైమ్ ద్వారా బాదితులు కోల్పోయిన డబ్బు త్వరగా రిఫండ్ అయ్యే విధంగా చూడాలి. పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి. తరచూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పై రౌడీ షీట్లు ఓపెన్ చేసి వారి పట్ల నిఘా ఉంచాలి. ఈ సందర్భంగా ఎస్పీ పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ము ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులను పి టి వారెంట్ ద్వారా కోర్టు లో ప్రవేశపెట్టి సైబర్ బాధితులకు భాసట గా నిలవాలని సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్ లో వుండాలని, గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏవిధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి అనే



విషయాలపై తగు సలహాలు మరియు సూచనలు చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టిసారించి, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ఆక్సిడెంట్ స్పాట్ ఏరియాలు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. తరచూ వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలి. ముఖ్యంగా ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, వాహనదారులతో మర్యాదగా మాట్లాడుతూ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, . నేర నియంత్రణతో పాటు, జరిగిన నేరాలను చేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛంధంగా వారి గ్రామలలో, ప్రధాన కూడళ్లలో, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్, మోసాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా పోలీసు కార్యాలయ ములో రెండు వారాల స్టేషన్ రైటర్ శిక్షణ పూర్తి చేసుకున్న 18 మంది మహిళా అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగినది. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదన ఎస్పి అడ్మిన్ కే నరసింహారెడ్డి,డిఎస్పిలు నాగేశ్వం రావు, సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ జార్జ్ , డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి , జిల్లాలోని సీఐలు, తదితరులు పాల్గొన్నారు.

# కురుస్తున్న అకాల వర్షాలు, రైతు కష్టం నీటి పాలు

(మొదటి పేజి తరువాయి)

సెంటర్ ల వద్ద ఉంటూ ఇబ్బందులు పడవలసిన దుస్థితి ఏర్పడింది. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో రైతులు సుమారు వేల ఎకరాలలో వరి పంట సాగు చేశారు. మరో పక్క అకాల వర్షాలు రావడంతో రాత్రి పగలు అనకుండా వరికుప్పల వద్ద కాపలాగా ఉండవలసిన పరిస్థితిఏర్పడింది. ఎప్పుడు వర్షం వస్తుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. రైతుల కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

## మానవత్వం చాటుకున్న కాచాపూర్ చిన్నారి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ మహిపాల్ కుమార్తె చిన్నారి ఆదేత్వ గురువారం తన పుట్టినరోజు సందర్భంగా తాను దాచుకున్న 8 వేల రూపాయల డబ్బులను హైదరాబాద్ అమీర్ పేట్ లోని ప్రభుత్వ స్టేట్ హొమ్ అనాధ ఆశ్రమంలో ఉన్న యువతులకు పండ్లు, చాక్లెట్లు, ఇతర తినుబండారాలను అందించారు. ఈ సందర్భంగా అనాధ యువతులు చిన్నారి ఆదేత్వ ను అభినందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## కామారెడ్డి జిల్లాలో దివ్యాంగుని దారుణ హత్య

**- మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు అంటున్న పోలీసులు**

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో ఓ దివ్యంగు డు దారుణ హత్యకు గురయ్యాడు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా పోలీసులు కేసు నమోదు చేసుకున్న సంఘటన గురువారం కామారెడ్డి జిల్లా లో వెలుగులోకి వచ్చింది. కామారెడ్డి జిల్లా సుభాష్ నగర్ మండలం లింగంపల్లి శివారులో గురువారం ఉదయం ఒక వ్యక్తి హత్యకు గురైన విషయం పోలీసులకు సమాచారం రావడంతో వారు హత్య సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. హత్యకు గురైన వ్యక్తిని బండరాలతో మోడీ హత్య చేసినట్లు గా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. లింగంపల్లి గ్రామానికి చివర్లో ఉన్న డంపింగ్ యార్డ్ సమీపంలో మృతదేహం లభించినట్లు తెలిపారు. అతనికి ఎడమ చేయి లేదని ఎస్ఐ రంజిత్ తెలిపారు. మృతుని సంబంధికులు ఎవరైనా ఉంటే సదాశినగర్ పోలీసులు సంప్రదించాలని ఆయన కోరారు. గుర్తుతెలియని దివ్యంగుని గుర్తు తెలియని దుండగులు హత్య చేసినట్లు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామ సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ గాండ్ల సిద్ధిరాములు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం సన్న వడ్లకు 500 బోనస్ కల్పించిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ వాసు యాదవ్, సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ సీఈఓ రమేష్ రైతులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక సర్వేను పరిశీలించిన అధికారులు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సమగ్ర సామాజిక ఆర్థిక, కుల గణన సర్వే ప్రక్రియను మండల అధికారులు శు క్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని అంతంపల్లి, లక్ష్మీ దేవునిపల్లి గ్రామాలలో వారు పర్యటించి సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా స్వయంగా అధికారులు సర్వే వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక సర్వేకు వచ్చే అధికారులకు సిబ్బందికి ప్రజలు సహకరించి సర్వే పూర్తయ్యేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**- ఎస్.పి. సిహెచ్. సింధు శర్మ**

**సూర్య కామారెడ్డి**



జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్.పి. సిహెచ్. సింధు శర్మ ఐ.పి.ఎస్ ఉంటుం దని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ( నవంబర్ 1వ తేది నుండి 07 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్.పి. సిహెచ్.సింధు శర్మ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటి ంగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ జయంతి ఉత్సవాలు

**సూర్య కామారెడ్డి**



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగిందని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉద్యోగులచే ప్రతిజ్ఞ నిర్వహించామని ఆయన తెలిపారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సర్వే పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి**



ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున పట్టణంలోని వాసవీ హై స్కూల్ సమీపంలోని వార్డులో జరుగుతున్న ఇంటింటి సర్వే ను కలెక్టర్ సిబ్బందితోపాటు మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అధికారులతో కలిసిపరిశీలించారు. సర్వే ప్రతీ ఇంటిలో నిర్వహించాలని, కుటుంబంలోని ప్రతీ ఒక్కరి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ఆ ఇంటిలోని సమాచారాన్ని సేకరించిన అనంతరం స్టిక్కర్ అంటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముంబాజిపేటలో పశు వైద్య శిబిరం

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ముంబాజిపేట్ గ్రామంలో శు క్రవారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు పశు వైద్యాధికారి హనా జోనస్ తెలిపారు .గ్రామంలో 265 పాడి గేదలకు,56 ఆవులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రవి,గోపాలమిత్ర ఎజాస్,రమేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సాయిలు రైతులు పాల్గొన్నారు.

## ఇంటింటా సర్వేను తప్పులు లేకుండా చేపట్టాలి

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇంటింటా కుటుంబ సర్వేను తప్పులు లేకుండా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి వాజిద్ హుస్సేన్ అన్నారు . రెంజల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు, ఐకెపి సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామాలలో ప్రతి ఇంటిలోని వారి యొక్క పూర్తి వివరాలను సేకరించి తప్పులు లేకుండా సర్వేను ప్రకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలలో ప్రతిరోజు 10 గృహాల చొప్పున సర్వేను చేపట్టి ఎటువంటి పొరపాట్ల లేకుండా నమోదు చేయాలని, ఒకటి రెండుసార్లు పరిశీలన చేసుకొని, స్టిక్కర్లను అతికించి యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ శ్రావణ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్, సూపర్డెంట్ శ్రీనివాస్,ఎంపీవో రఫీ అహ్మద్, ఏ పీఎం చిన్నయ్య, పి ఆర్ టి యు మండల కార్యదర్శి కిషోర్, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ ల పనులను యుద్ధ ప్రతిపాదికన జరిపిస్తున్న ఆర్డీవో మన్నే ప్రభాకర్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిరుపేదల కోసం ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ లో పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే మదన్ మొర పెట్టుకోగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పరిశీలించి ఇక జరగవలసిన పనుల కోసం 40 లక్షలు మంజూరు చేయడంతో మంజూరు చేసిన నిధులతో యుద్ధ ప్రతిపాదికన డబుల్ బెడ్ రూమ్ రూమ్ రోడ్లు మురికి కాలువలు కరెంటు మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని దగ్గర నుండి ఆర్డిఓ మన్నె ప్రభాకర్ పర్యవేక్షిస్తున్నారు శుక్రవారం ఆడియో మన్నె ప్రభాకర్ తో కలిసి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు కాంట్రాక్టర్ తో మాట్లాడారు పనులు అతి. త్వరంగా ముగించాలని పనుల్లో ఎలాంటి నాణ్యత లోపించరాదని కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు ఎమ్మెల్యే గారి ఆదేశాలతో ఆర్డీవో మన్నె ప్రభాకర్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు లబ్ధిదారులకు అందజేయడంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని కాంట్రాక్టర్ కు తెలియచేశారు ఆయన తో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, పంచాయతీ రాజ్ డి ఈ గిరిధర్ తో పాటు ఆయా అధికారులు ఉన్నారు.



# ఇందిరమ్మ కమిటీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

## - అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య, నిజామాబాద్**



ఇందిరమ్మ కమిటీల పేరుతో అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ఇళ్ళు కేటాయించాలని చూస్తుంది నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త ఆరోపించారు. నియోజకవ ర్గంలో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ళ జాబితా ప్రజాక్షేత్రంలో నిర్ణయించాలని సూచించారు. 3500 ఇళ్ళతో పాటు కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిజమైన అర్హులైన గరిబోళ్ళకి ఇవ్వాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపడతామని ప్రకటించి కనీస చర్య చేపట్టలేదని ఆరోపించారు. గత బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల అధికారంలో ఉండి నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలో ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసి కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లకు తెర తెలిపిందని ఎమ్మెల్యే విమర్శించారు. మార్పు కావాలని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు చూసి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్కటి కూడా దిక్కు లేదన్నారు. తెలంగాణలో నిజమైన అర్హులైన వారికీ కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇళ్ళు పంచే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెరలేపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో పేదోని సొంతింటి కల కలగానే మిగిలేలా చేస్తామంటే చూస్తూ ఊరుకోమని, నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేకు తెలియకుండా ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ పేరుతో కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల పేర్లను ఎంపిక చేస్తామంటే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో మరో ఉద్యమాన్ని చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితా ప్రజాక్షేత్రంలో నిజమైన అర్హులను ఎంపిక చేయాలని, డబుల్ బెడ్ రూమ్ లను కూడా అర్హులైన వారికీ కేటాయించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో అర్హులందరితో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# సమగ్ర కుటుంబ సర్వేను డోర్ టు డోర్ నిర్వహించాలి

## - ఎంపీడీవో నరేష్

**సూర్య,లింగంపేట్**

సమగ్ర కుటుంబ సర్వేను డోర్ టు డోర్ పక్కగా నిర్వహించాలని ఎంపీడీవో నరేష్ ఎన్యుమరేటర్ల్ కు సూచించారు. శుక్రవారం లింగంపేట్ మండలంలోని శెట్పల్లి, అయ్యపల్లి,శెట్పల్లి సంగారెడ్డి,గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు.వీరితోపాటు ఎంపిఓ మలహరి రాంపల్లి, బలాపూర్,రాంపల్లి స్కూల్ తండాలను పరిశీలించి సర్వేను సక్రమంగా నిర్వహించాలని ఎన్యుమరేటర్ల్ కు పలు సూచనలు తెలిపారు.



## అనారోగ్యం తో బాధ పడుతున్న కాంగ్రెస్ కార్యకర్త ను పరిమర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన కన్నే బోయిన అంజయ్య అనారోగ్యం తో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న మాజీ పురపాలక చైర్మన్ కుడుముల సత్యనారాయణ శుక్ర వారం కన్నెబోయిన అంజయ్య వాళ్ళ ఇంటికెళ్లి పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. హైద్రాబాద్ లో నీ ఆసుపత్రి కి వెళ్లి చూపించుకో డాక్టర్లు తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు ఆయన వెంట మాజీ ఎంపీటీసీ గంటసాయిలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యామ రాజయ్య, యామ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



## సిఎం ను కలిసిన నాయకులు

**సూర్య, భీమ్‌గల్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు ముత్యాల సునిల్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ కన్నె సురేందర్ కలిశారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో మాజీ ఎంపీపీ చేరారు. బాల్కొండ నియోజకవర్గం అభివృద్ధి కి సహకరించాలని ఈ సందర్భంగా నాయకులు ముఖ్యమంత్రిని కోరారు. నియోజకవర్గం లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఎన్నికల కొరకు హడావిడి గా పనులను మొదలు పెట్టి మధ్యలో నిలిపి వేసిన పనులను ప్రజల సౌకర్యం దృష్టిలో ఉంచుకుని పూర్తి చేయవలసిందిగా ఈ సందర్భంగా నాయకులు ముత్యాల సునిల్ కుమార్ కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి బాల్కొండ నియోజకవర్గం లో అభివృద్ధి కి అన్ని విధాలుగా సహకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గం అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా సహకారం అందజేస్తానని భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి కి ముత్యాల సునిల్ కుమార్ తో పాటు కన్నె సురేందర్ ధన్యవాదములు తెలిపారు. వీరి వెంట నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఉన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**సూర్య, రెంజల్ :**

పేకాట స్థావరంపై దాడి చేసి పేకటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై ఇ. సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని సాటాపూర్ గ్రామంలోని గుండ్ల గల్లీలో నమ్మదగిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి, ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుండి 3200 నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పర్చనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి.

**సూర్య, ఎడపల్లి**

ఎడపల్లి మండలం కేంద్రంతోపాటు ,జానకంపేట గ్రామంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పై వాడలలో తిరుగుతూ శుక్రవారం సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను ప్రణాళిక ప్రకారం, రూపొందించుకొని ఇంటింటికి వెళ్లి నమూనా పత్రాన్ని అందజేసి తప్పులు లేకుండా, పారదర్శకంగా ఇంటి వివరాలు సేకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ మన్మోహన్ శర్మ, ఎడపల్లి,జానకంపేట పంచాయతీ కార్యదర్శి లు నాగరాజు గౌడ్, ప్రేమ్ దాస్, సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి బంజ కామప్ప, సిబ్బంది, ఉన్నారు.

## పోగొట్టుకున్న ఫోను అందజేత

**సూర్య, మాచారెడ్డి**



పాల్వంచ గ్రామానికి చెందిన తోట లక్ష్మణ్ తండ్రి నారాయణ అనే వ్యక్తి తన ఫోనును పోగొట్టుకున్నట్లు మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫోనును ట్రేస్ చేసి ఫిర్యాదుదారుడికి శుక్రవారం మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ అనిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా తమ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు.



## విద్యార్థులకు ఐడీ కార్డులు వితరణ.

### - (1980-82) పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు (1980-82) పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఐడీ కార్డులు శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నునుగుండ సత్యనారాయణ మూర్తి, బంజార తాండ, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఏ. రాజశేఖర్ చౌదరి, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రామిరెడ్డి, రాము, సభాత్ క్రిష్ణ, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా దీపావళి లక్ష్మీ పూజల వేడుకలు

**సూర్య, రెంజల్ :**



మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష్మీ పూజ కార్యక్రమం నిర్వహిస్తూ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. దీపావళి పండుగను చెడుపై, మంచి విజయం సాధించిన పర్వదినంగా జరుపుకుంటారు.దీపావళి ప్రత్యేకతలో భాగంగా లక్ష్మీ దేవిని పూజించడం కూడా ఉంది. లక్ష్మీదేవి ధన, సమృద్ధి దేవతగా భావించబడుతుంది. ఈ రోజు లక్ష్మీ పూజ చేయడం ద్వారా ధనం, ఆర్థిక శ్రేయస్సు కలుగుతుందని నమ్మకం.దీపావళి నరకచతుర్దశి అనే పేరుతో కూడా జరుపుకుంటారు. ఇది శ్రీకృష్ణుడు నరకాసురుణ్ణి సంహరించిన రోజు అని భావిస్తారు. ఈరోజు చీకటిని పారద్రోలే శక్తిగా, సత్యం మరియు ధర్మం గెలిచిందంటారు. వ్యాపారస్తులు, గృహాలలో లక్ష్మీ పూజలను నిర్వహించి, టపాకాయలు పేలుస్తూ సంబరాలను ఘనంగా జరుపుకుంటారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

**సూర్య,భీమ్‌గల్ :**

భీమ్‌గల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం పేకాట ఆడుతున్న పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నట్టు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించడం జరిగింది. సికింద్రాపూర్ గ్రామంలో ఐదుగురు పేకాట ఆడుతుండగా పట్టుకున్నారు. వారి నుండి రూ 9100 స్వాధీనం చేసుకున్నారు. రహత్ నగర్ లో పేకాట ఆడుతున్న నలుగురి నుండి రూ 54450 స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పేకాట ఆడేవారిని సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు.

# బి.ఆర్.ఎస్ తోనే తప్పిన చార్జీలు

**సూర్య, భీమ్‌గల్**



బీఆర్ఎస్ పోరాటంతోనే ప్రజలకు కరెంట్ చార్జీల పెంపు తప్పిందని బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దోనకంటి నర్సయ్య అన్నారు. భీమ్ గల్ మండల కేంద్రంలో బి. ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను చూస్తే విద్యుత్ పై ఆయనకు అవగాహన లేనట్లు తాము భావిస్తున్నామన్నారు. డిస్కంలు ప్రభుత్వ అధీనంలో పని చేస్తాయని ,ఇటీవల డిస్కంలు కచ్చితంగా విద్యుత్ చార్జీలు పెంచుతామని ప్రభుత్వం కోరాయని అన్నారు. ఈ విషయం పై ఈ. ఆర్ .సి ప్రజల అభిప్రాయాన్ని కోరగా తమ పార్టీ నాయకుడు కే.టి.ఆర్ ఆదేశాల మేరకు విద్యుత్ చార్జీలు పెరగడం వల్లన పెద ప్రజల పై భారం పడుతుందని విద్యుత్ చార్జీలు పెంచకూడద్దని రాష్ట్ర నలుమూలల తమ పార్టీ ఆద్వర్యంలో ఈ.ఆర్.సిని కోరడం, నిరసన కార్యక్రమాలు చెయ్యడం వల్లనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుదల విషయంలో వెన్నక్కి తగ్గిందని దీన్ని మానాల మోహన్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతికి కేరాఫ్ అని అన్నారు. ఈ దేశంలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించిన ఘనత బి. ఆర్.ఎస్ ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మళ్లీ కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయని, కరెంట్ ఎప్పుడు వస్తుందో, పోతుందో ఎవరికి తెలియదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, ఇప్పటికీ ఏ యొక్క హామీలు పూర్తిగా అమలు చేయలేదని,వాటిని అమలు చేసేదాకా బి. ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వెంటపడుతమని అన్నారు. నియోజకవర్గంలో వడ్ల కుప్పలు ఎక్కడిక్కడ రోడ్లపై ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, దానివల్లన రైతులు వడ్లను దళారులకు అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. సన్న వడ్లను బొనస్ ఇస్తామని ప్రకటించిందని దానిని అమలు చేసే విధంగా ప్రయత్నం చేయాలని మానాల మోహన్ రెడ్డికి సూచించారు. నియోజకవర్గంలో ఇంకా వేలాది మందికి రైతు రుణమాఫీ కాలేదని ఈ విషయంపై బహిరంగ చర్చకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతు బంధు, పెంచుతామన్న పెన్షన్లు,నిరుద్యోగ భృతి, కే.సి.ఆర్ కిట్టు కూడా ఇవ్వలేదన్నారు. ఈ తొమ్మిది నెలల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 90 వేల కోట్ల అప్పు చేసిందని ఆరోపించారు. రుణమాఫీ కలేని రైతులతో తాము భీమ్‌గల్ బస్టాండ్‌లో బహిరంగ చర్చకు వస్తామని, మీరు కూడా రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవి, జెడ్పీకో ఆప్షన్ మోయిజ్, కౌన్సిలర్ నర్సయ్య,శర్మ నాయక్, మల్లెల ప్రసాద్, దశ గౌడ్, తుక్కజీ నాయక్, నీలం రవి, రాము, పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేట్‌లో కుటుంబం నిర్ధారణ సర్వే

**సూర్య నాగిరెడ్డిపేట్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబర్ 6 నుండి చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా నాగిరెడ్డి పేట్ మండలంలోని గ్రామాల్లో శుక్రవారం కుటుంబ నిర్ధారణ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కుటుంబ నిర్ధారణ సర్వే కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ నిర్ధారణ జరుపుతున్నట్టు తెలిపారు. ధర్మారెడ్డి గ్రామంలో నిర్వహి స్తున్న కుటుంబ నిర్ధారణ సర్వేను మండల ప్రత్యేక అధికారిణి రత్నం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ నిర్ధారణ సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఒక ఇంట్లో ఒక కుటుంబమే ఉంటున్నదా, లేక ఒక ఇంట్లోనే తల్లిదండ్రులు, కొడు కులు వేర్వేరుగా రెండు, మూడు కుటుంబాలు ఉంటున్నాయా అనే దానిపై అధికారులు కుటుంబ యజమాని ద్వారా వివరాలను సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని కలిసిన మాజీ జెడ్పిటిసి

**సూర్య నాగిరెడ్డిపేట్**



శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని శుక్రవారం స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి దీపావళి సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించి. స్వీట్లు తినిపించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**- 9 సెల్ ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలు, రూ 9 వేల నగదు స్వాధీనం**

**- ఎస్సై మల్లారెడ్డి**

**సూర్య నాగిరెడ్డిపేట్**




నాగిరెడ్డిపేట్ మండలంలోని బెజగం చెరువు తండా పరిధిలోని పాశం కుంట సమీపంలో పేకాట ఆడుతున్నారని శుక్రవారం సమాచారం రాగా ఎస్సై మల్లారెడ్డి సిబ్బందితో కలిసి పేకాట సవరం పై దాడి చేశారు. పేకాట ఆడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 9 సెల్ ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలు, రూ 9 వేల నగదును స్వాధీనపరుచుకున్నట్టు, ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట ఆడితే గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మానాల

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం దేవన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త బొండ్ల సుదర్శన్ ఇటీవలే మృతిచెందారు. ఈ విషయాన్ని పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పేద కుటుంబం కావడంతో రూ. 5వేలు, క్వింటాల్ బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు. భవిష్యత్తులో సుదర్శన్ కుటుంబాన్ని ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరే స్వామి, డీసీసీ డెలిగేట్ కుంట రమేష్,గోపాల్ నాయక్, అనంత్ రావు, రాములు, రమేష్, దారిసింగ్, రిగ్గు గంగాధర్ పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేక పురుగు మందు తాగి బాలుడు మృతి

**సూర్య సదాశివనగర్**



మతిస్థిమితం లేక పురుగుల మందు తాగి బాలుడు మృతిచెందిన ఘటన సదాశివనగర్ మండలంలో జరిగింది. వజ్జేపల్లి గ్రామానికి చెందిన పేరం భాను ప్రసాద్ (11)కు మతిస్థిమితం లేదు. శుక్రవారం పురుగు మందు తాగడంతో గమనించిన కుటుంబీకులు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రంజిత్ కుమార్ తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## పదోన్నతి పొందిన సిఆర్పిఎఫ్ ఎస్ఐకి సన్మానం

**సూర్య సదాశివనగర్**



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన సురుకంటి రాజేశ్వర్ రెడ్డి సిఆర్పిఎఫ్ ఎస్సైగా పదోన్నతి పొందడం తో ఆయన స్నేహితులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. దేశ అంతర్గత రక్షణలో కీలకమైన బాధ్యత గల సిఆర్పిఎఫ్‌లో కానిస్టేబుల్‌గా కొలువులో చేరి అంచెలంచలుగా సిఆర్పిఎఫ్ ఎస్సైగా పదోన్నతి పొందడం గర్వంగా ఉందని అన్నారు. ఎంతో మందికి రక్షణ కల్పించడంతో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన రాజేశ్వర్ రెడ్డికి పదోన్నతి రావడం గర్వించదగ్గ విషయమని సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగేలా రాజేశ్వరరావు అన్నారు. మీలాంటి వారి సేవలు దేశ అంతర్గత భద్రతకు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. రాజేశ్వర్ రెడ్డికి పదోన్నతి పొందడం సదాశివనగర్ మండలానికి గర్వకారణం అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్థానిక సింగల్ విండో చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, సి డి సి చైర్మన్ ఈర్షదొద్దిన్, ప్రముఖ పారిశ్రామికవేత్త పైడి సంతోష్ రెడ్డి, చక్రధర్ గౌడ్, రాజేందర్ గౌడ్, శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన నాగమోళ్ల బాబుకు నలుగురు కూతుళ్లు తన పెద్ద కూతురు అయినా సరిత 24 గత నెల రోజుల క్రితం నుండి తన భర్తతో గొడవల కారణంగా తల్లిగారింటి వద్దనే ఉంటుంది అయితే ఈనెల 29న ఇంట్లో ఎవరికి చెప్పకుండా సరిత వెళ్లిపోయినదని దీంతో సరిత తండ్రి అయిన బాబు ఆమె కోసం వెతకగా ఏలాంటి ఆచూకీ లభించకపోవడంతో బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.

## మాజీ యంపి బీబీ పాటిల్ జన్మ దినం ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు

**సూర్య, ఎల్లారెడ్డి**




జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బి బి పాటిల్ జన్మదిన సందర్భంగా ఎల్లారెడ్డి బిజెపి పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పెద్దెడ్ల నర్సింలు, పట్టణ అధ్యక్షులు కుసలకంటి సతీష్, రాష్ట్ర నాయకులు బత్తిని దేవేందర్, బాలకిషన్, నక్క గంగాధర్, మాజీ సెన్సార్ బోర్డు మెంబర్ రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే, రాజేష్, యువమోర్చా అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు, ఓబిసి మోర్చా అధ్యక్షులు సాయిలు, జిల్లా మండల నాయకులు ఎస్ ఎన్ రెడ్డి, ప్యాలల రాములు, సాయిలు,కిషన్, మహేందర్, కిష్టయ్య యువ నాయకులు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ షాప్ ప్రారంభోత్సవం

**-గ్రామ ప్రజలకు మరింత సేవల అందుబాటు**

**రాజంపేట సూర్య**



రాజంపేట గ్రామ ప్రజలకు రేషన్ సదుపాయాలు మరింత సులభంగా అందేలా చేయడానికి, గ్రామంలో కొత్తగా రేషన్ షాప్ నెంబర్ 5 ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామంలో ఒక సంతోషకరమైన వాతావరణాన్ని తెచ్చింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ రాజంపేట అనిల్ కుమార్, ఆర్ఐ నజీముద్దీన్, జూనియర్ అసిస్టెంట్ సరిత గారు హాజరయ్యారు. రేషన్ షాప్ యూనియన్ సభ్యులు, గ్రామ ప్రముఖులు, గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**కార్యక్రమ వివరాలు**

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని రేషన్ సదుపాయాలను మరింత విస్తరించడం ద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు. రాజంపేట గ్రామంలో ప్రజల కోసం మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో, నూతన రేషన్ షాప్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీని వల్ల గ్రామ ప్రజలు తక్కువ దూరంలోనే రేషన్ సరుకులు పొందగలరు, అలాగే వారికీ అందుబాటులో ఉంటుందని, అవసరాలకు తగిన విధంగా సకాలంలో అందజేస్తామని హామీ ఇచ్చారు.

**రేషన్ షాప్ ప్రాధాన్యత**

ప్రభుత్వం ప్రజలకు కేవలం తక్కువ ధరలలోనే కాకుండా, నాణ్యమైన సరుకులను అందజేయడానికి రేషన్ షాపులను ఉపయోగిస్తుంది. ఈ షాపులు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ముఖ్యమైన సేవలను అందజేస్తాయి. ముఖ్యంగా పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు ఇది ఒక పెద్ద సాయం. రేషన్ ద్వారా అందజేయబడే బియ్యం, గోధుమలు, చక్కెర, నూనె వంటి రోజువారీ సరుకులు, కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిస్తాయి.

**నూతన రేషన్ షాప్ ప్రారంభం**

రేషన్ షాప్ నెంబర్ 5 ప్రారంభించడం ద్వారా గ్రామ ప్రజలకు ఎక్కువ చేరువలోనే రేషన్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఈ షాప్ ప్రారంభం గ్రామ ప్రజలకు సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, వారికీ రేషన్ సరుకులు సులభంగా అందుతాయి. ఇలాంటి షాపులు గ్రామంలో మరింత సేవల ప్రాప్తిని మెరుగుపరుస్తాయని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.

# గృహజ్యోతి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాం

### - మానాల మోహన్ రెడ్డి - విద్యుత్తు రంగాన్ని విధ్వంసం చేసిందే బి.ఆర్.ఎస్ పార్టీ
### - బహిరంగ చర్చకు రావాలని సవాల్

**సూర్య,భీమ్‌గల్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలో భాగంగా అర్హులైన వారికి 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే గృహాలకు ఉచితంగా అందించి ,గృహజ్యోతి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర సహకార చైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. భీమ్‌గల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలలో విద్యుత్ చార్జీలు పెంచి గృహ వినియోగదారుల,వ్యాపార వినియోగదారుల నడ్డి విరిచిన టిఆర్ఎస్ నాయకులు , ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులు పెంచిన విద్యుత్ చార్జీలు చాలా ఉన్నాయని, అందులో భాగంగా గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్తు రంగాన్ని విధ్వంసం చేయటంతో పాటు అడ్డగోలు విద్యుత్తు ఛార్జీలను పెంచి వినియోగదారులకు వాతలు పెట్టింది. ఛార్జీల పెంపుతో తెలంగాణలోని అన్ని వర్గాలపై మోయలేనంత భారం మోపిందన్నారు.తమ ప్రభుత్వ హయాంలో తెలంగాణలో విద్యుత్తు ఛార్జీలు పెంచనే లేదని ఆ పార్టీ నేతలు అబద్దాలు వల్లిస్తున్నారు. గతంలో తాము చేసిన పాపాలను కొత్త ప్రభుత్వానికి అంటగట్టేందుకు కుట్రలు పన్నుతున్నారు.2015-2016లో డొమెస్టిక్, నాన్ డొమెస్టిక్, అన్ని కేటగిరీల నుంచి విద్యుత్తు ఛార్జీల ద్వారా రాష్ట్రంలోని డిస్కంలు (ఎన్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్) రూ.18845 కోట్లు వసూలు చేశాయని,2023-24లో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి విద్యుత్తు ఛార్జీల ద్వారా డిస్కంలకు వచ్చిన రాబడి రూ. 43439 కోట్లు. ఈ లెక్కన పదేండ్లలో అన్ని వర్గాలపై అప్పటి ప్రభుత్వం వడ్డించిన విద్యుత్తు ఛార్జీల భారం రూ.24594 కోట్లు, ఇందులో పెరిగిన కనెక్షన్లు, పెరిగిన విద్యుత్తు వినియోగం పక్కనపెట్టినా దాదాపు రూ.20 వేల కోట్ల భారం ఛార్జీల పెంపు ఫలితమేన్నారు.2014 నుంచి 2024 మధ్య కాలంలో గత ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలను పెంచిన తీరు చూస్తే అర్థం అవుతుందన్నారు. 2020 కి ముందు ఫిక్స్ చార్జీల ప్రస్తావన లేనేలేదని , గృహ వినియోగదారుల నుండి ఫిక్స్డ్ చార్జీలు వసూలు చేసిందే బి. ఆర్.ఎస్ పార్టీ అని గుర్తు చేశారు.తను చెప్పిన వాటిలో అబద్దాలు ఉంటే ,పెద్ద ప్రజల పైన ప్రశాంత్ రెడ్డికి మక్కువ ఉంటే బహిరంగ చర్చకు సిద్ధం కావాలని , సమయం,స్థలం వారే నిర్ణయించి తెలిపితే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ చేశారు.ఈ కార్యక్రమంలో ముచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోదిరే స్వామి,టౌన్ అధ్యక్షులు నర్సయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అనంతరావు ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్,బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరాడి రాజు, బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షులు నాగేంద్రబాబు,మండల యువజన అధ్యక్షులు బద్దం అవినాష్,మాజీ ఎంపీపీ కన్న సురేందర్, చంద్రు నాయక్, సురేష్, బొర్రన్న, విక్రమ్, నరసయ్య,నవీన్,వంశీ,అనిల్, శ్యామ్ రాజ్, మీరాజ్, కలీం, శ్రీను,సాయి, శివ, విక్రం, రత్నం, యాదగిరి, ఇక్రం,తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన చైర్మన్...

**సూర్య, బోధన్**



మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతూ ఆర్థికంగా బలోపేతం కావాలని మున్సిపల్ చైర్మన్ తూము పద్మా శరత్ రెడ్డి అన్నారు. బోధన్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో మేప్మా ద్వారా ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి క్యాంటీన్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. మహిళలు ఐక్యతగా పని చేసుకుంటూ వ్యాపారంలో ముందుకు సాగుతున్న వారికి ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. స్త్రీ శక్తి క్యాంటీన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటనారాయణ, కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ఇంద్ర కరణ్, నాయకులు బొగ్గుల ప్రభాకర్, వకీల్, మెప్మా అధికారి శ్రీనివాస్, మహిళా సంఘం సభ్యులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**సూర్య, మాక్లూర్**



మండలంలోని కల్లెడ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు స్పందన,శ్రేయ,అఖిల శనివారం నుంచి ఆదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగరాజ్,పిడి సురేందర్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామ ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

## ధర్మరెడ్డిలో కుటుంబం నిర్ధారణ సర్వే.

**సూర్య, నాగిరెడ్డిపేట్**

రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుండి చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వే లో భాగంగా మండలంలోని ధర్మ రెడ్డి గ్రామంలో శుక్రవారం కుటుంబ నిర్ధారణ సర్వే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ రత్నం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుటుంబ నిర్ధారణ సర్వేలో కుటుంబ యజమాని వివరాలను సేకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో, పంచాయతీ కార్యదర్శి రమేష్ ,ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాచారెడ్డిలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**సూర్య, మాచారెడ్డి**




మాచారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం బిజెపి కార్యకర్తల సమావేశం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని మండలానికి సంబంధించిన 100, ప్రాథమిక సభ్యత్వాలు పూర్తిచేసిన 24,మందికి క్రియాశీలక సభ్యత్వం అందించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యుడు నుండి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు అన్ని సీట్లను బిజెపి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యం లో 5న ఉచిత కంటి వైద్య శిబిరం.

### - విశ్రాంత ఉపాధ్యాయ అధ్యక్షుడు ఆకుల కిష్టయ్య

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రం లోనీ పెన్షనర్ల భవనం లో ఉచిత కంటి వైద్య శిబిరం నుఈ నెల 5 న కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు విశ్రాంత ఉపాధ్యాయ నిర్వాహకులు ప్రధాన కార్యదర్శి డి కృష్ణమూర్తి, విశ్రాంత ఉపాధ్యాయ అధ్యక్షుడు ఆకుల కిష్టయ్య,లు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ కుటుంబ సభ్యులకు, రిటైర్డ్ ఉద్యోగులకు, ఆరోగ్యశ్రీ కార్డు దారులు వచ్చేనెల 5వ తారీఖున స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలోనీ పెన్షనర్ల భవన్ కు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 ఒంటి గంట వరకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, కంటి వైద్య శిబిరానికి విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు కంటి పరీక్షలు చేసుకోవాలనుకునే వారు ఉదయం చేరుకోవాలని కోరారు కంటి వైద్య శిబిరానికి వచ్చేవారు తమ తమ హెల్త్ కార్డులు తప్పకుండా తీసుకురావాలని తెలిపారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయ కోశాధికారి నర్సింగ్ రావు వున్నారు

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**సూర్య,లింగంపేట్**

పేకాట, జూదం ఆడి కుటుంబాలను ఆర్థికంగా నాశనం చేసుకోవద్దని లింగంపేట్ ఎస్సై అరుణ్ పేకాటరాయులకు హెచ్చరించారు.గురువారం అర్ధరాత్రి బాణాపూర్ శివారులో పేకాట ఆడుతున్నారని పక్క సమాచారం మేరకు పేకాట స్థావరంపై పోలీసులతో దాడి చేసి పలువురుని అదుపులోకి తీసుకొని ఎనిమిది సెల్ ఫోన్లు, 11850/- రూపాయల నగదు స్వాధీనం చేసుకొన్నమన్నారు.పేక ముక్కలను సీజ్ చేసి ఎనిమిది మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.దాడిలో పాల్గొన్న పోలీసులు కిరణ్,రాజు,రవీందర్ ఉన్నారు.

## పేకాట స్థావరాలపై మెరుపు దాడులు

**సూర్య, బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. గురువారం రాత్రి 15 స్థానాలపై దాడులు నిర్వహించి 94 మంది పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సిఐ వెంకట్ నారాయణ తెలిపారు. వారి వద్ద నుంచి 78 మొబైల్ ఫోన్స్ తో పాటు 1,96,500 స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు.

## పేకాట రాయుళ్ళ అరెస్టు

**సూర్య మాక్లూర్**

మండలంలోని పలు గ్రామాలకు చెందిన 15 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ శుక్రవారం తెలిపారు.ఎస్ఐ కథనం ప్రకారం పేకాట ఆడుతున్నరన్న పక్క సమాచారం మేరకు రైడ్ చేసి 15 మందిని అదుపులోకి తీసుకొని 4 కేసులు చేసి,పేకాట రాయుళ్ల వద్ద నుండి 15,040 రూపాయలు సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఇంటింటి సర్వే ను చేపట్టిన అధికారులు

**సూర్య రెంజల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇంటింటి సర్వేను రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో ప్రారంభించినట్లు మండల అధికారులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కూడా ఇంటింటి సర్వేను చేపట్టి వారి యొక్క వివరాలను సమగ్ర సమాచారాన్ని నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో వెంకటేష్, సూపర్డెంట్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రరావు, పిఆర్టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగం గౌడ్, కిషోర్, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.




## నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసి మోసం..

### - అక్రమ పనులపై పోలీసుల చర్యలు..

**సూర్య రాజంపేట**

ఈ రోజుల్లో నిరుద్యోగులకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామంటూ నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోవడం తరచుగా జరుగుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి నిరుద్యోగులను నమ్మించి, విదేశాల్లో మంచి జీతంతో ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసే ఏజెంట్లు ఎక్కువయ్యారు. వారి నిర్లక్ష్యంతో మరియు ద్వేషపూరిత ప్రయోజనాలతో ఆత్మవిశ్వాసం కలిగిన నిరుద్యోగుల జీవితాలను కష్టాల్లోకి నెట్టివేస్తున్నారు. ఇటువంటి సంఘటనలో భాగంగా రాజంపేట ప్రాంతంలో ఒక నకిలీ ఏజెంట్ మోసాలకు పాల్పడిన ఘటన ఇటీవల వెలుగుచూసింది.

**ఘటన వివరాలు..**

రాజంపేట ప్రాంతానికి చెందిన ముగ్గురు నిరుద్యోగులు తామే విధంగా కష్టాలు పడుతూ, తమ కుటుంబాలకు కొంత భరోసా ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు. తమ సమస్యలకు పరిష్కారం కోసం విదేశాలకు వెళ్లాలని నిశ్చయించుకున్నారు. ఈ నేపథ్యంలో గౌడ మల్లేశం అనే వ్యక్తి వీరికి విదేశీ ఉద్యోగం కల్పిస్తానని చెప్పి నమ్మించాడు. అతని మాటలు నమ్మి వారు తన వద్దకు వచ్చినప్పుడు, వీసా మరియు ఇతర ఖర్చుల పేరుతో ప్రతి వ్యక్తి నుండి రూ. 1,20,000 వసూలు చేసుకున్నాడు. అయితే ఆ తర్వాత మల్లేశం పరారై, బాధితులకు వీసాలు లేదా విదేశీ ఉద్యోగాలు ఏవీ అందించలేదు. ఈ కారణంగా మోసపోయిన బాధితులు అతనిపై రాజంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**పోలీసులు చేసిన విచారణ.**

2023 డిసెంబర్‌లో కేసు నమోదు అయినప్పటికీ, మల్లేశం అప్పటి నుండి పరారీలో ఉన్నాడు. రాజంపేట పోలీసులు అతని వెతుకులాటను ప్రారంభించి, స్థానిక ఎస్సై పుష్పరాజ్ నేతృత్వంలో విశ్వసనీయ సమాచారాన్ని సేకరించి, గౌడ మల్లేశాన్ని పట్టుకున్నారు. అతను నిజంగా దోమకొండ మండలానికి చెందిన వ్యక్తిగా ఉన్నప్పటికీ, పరారీలో ఉన్న కాలంలో తన పేరును మార్చుకుని పాల్వంచ ప్రాంతంలో మోసపూరిత కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.